# పొలిటికల్ టూరిస్టులతో ప్రయోజనం శూన్యం

● బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ● అమీర్‌పేట డివిజన్‌లో విస్తృత ప్రచారం


బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హారతిపట్టి స్వాగతం పలుకుతున్న మహిళ


గులాబీ కండువాలు కప్పి యువకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట్, నవంబర్ 22 : కల్లబొల్లి మాటలతో ఓటర్లను బోల్తా కొట్టించాలని ప్రయత్నిస్తున్న పొలిటికల్ టూరిస్టులతో ప్రయోజనం శూన్యమని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఎన్నికల్లో ఒక్కసారి ఓటమి ఎదురైతే వారు తిరిగి కనబడరని పేర్కొన్నారు. అందుకే నిత్యం ప్రజల మధ్య ఉండే వారికి.. చుట్టుపు చూపుగా వచ్చి పోయే వారిని ఓటర్లు గుర్తించాలన్నారు. బుధవారం ఉదయం అమీర్‌పేట్ డివిజన్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో మంత్రి మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పన, అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల వర్తింపు, పేదల వైద్యానికి ఆసుపత్రుల నిర్మాణాలు, శ్మశానవాటికలు, కబరస్థాన్‌ల అభివృద్ధి వంటి ఎన్నో ప్రజోపయోగ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేపడుతూ వస్తున్నదన్నారు. ఇటువంటి ప్రణాళికలేవీ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు లేవని, కేవలం అధికారం కోసం అబద్దాలు చెబుతూ ఓటర్లను మోసగించడమే పనిగా మరోసారి ముందుకు వస్తున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురుమూర్తినగర్, బీకే గూడ మసీదు బస్తీ, ఎస్ఆర్ నగర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయ పరిసరాల్లో పర్యటించిన తలసానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఆయనకు ఘనస్వాగతం పలికారు.

### బీఆర్ఎస్‌లో చేరిక..

బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రజాకాంక్షల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే పెద్దపీట వేస్తుండటాన్ని జీర్ణించుకోలేని యువకులెందరో ఆయా పార్టీలను వీడి.. ప్రజల కోసమే పాటుపడుతున్న బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. అమీర్‌పేట్ డివిజన్ గురుమూర్తినగర్‌కు చెందిన యువకులు శేఖర్, సుశాల్‌యాదవ్, శ్రీనివాస్, విజయ్ కృష్ణ, సంతోష్‌తో పాటు మరికొందరు యువకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ విజయానికి కృషిచేస్తామని వారు వెల్లడించారు.


ఎస్ఆర్ నగర్‌లో మంత్రి తలసానిని సన్మానించిన మహిళలు


మసీదు బస్తీలో మహిళలకు నమస్కరిస్తున్న తలసాని

# మంత్రి తలసానిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

బన్సీలాల్‌పేట్, నవంబర్ 22 : సనత్‌నగర్ నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం పద్మారావునగర్‌లోని అభినవ నగర్ కాలనీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.


అభినవ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు

ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పుశ్వంత్‌రెడ్డి, రాజేశ్‌గౌడ్, బాలకృష్ణ, సుధాకర్‌రెడ్డి, హరిచారి, అనిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్‌లోని రామస్వామి కాంపౌండ్ బస్తీలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని ఎన్నికల ఇన్‌చార్జి జగదీశ్‌గౌడ్ ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు నాగభూషణం, సురేశ్, ఆనంద్, సునీత, రాజు, భానుప్రకాశ్, కణ్ణన్, అశోక్ పాల్గొన్నారు.

అదేవిధంగా మంత్రి తలసానికి మద్దతుగా భోలక్‌పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబు, అశోక్, మహేందర్ గౌడ్, కిరణ్, శివ, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.


రామస్వామి కాంపౌండ్ బస్తీలో ఎన్నికల ఇన్‌చార్జి జగదీశ్‌గౌడ్, నాయకుల ప్రచారం


భోలక్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

**SUMMONS**
**IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT: SANGAREDDY**
**O.S. NO. 815 OF 2020**
Between:
B.Manemma & Others ...Plaintiffs
AND
K.Kumar & others ...Defendants
To
9. Bijay Kumar Mandhani S/o. GanpathlalMandhani, Aged about 61 years, Occ: Business, R/o. H.No. 6-3-856/A/357,2nd floor Ameerpet, Hyderabad-500016. ...Defendant no. 9
Whereas the plaintiffs filed the above suit for partition & separate possession and the same stands posted on 11-12-2023 at 10.30 A.M for your appearance. If you fail to appear on the said date and time the matter will be heard and determined in expartee.
(BY ORDER OF THE COURT)
**Sd/- R. VINOD REDDY,**
**B.Shankariah**, Advocates,
182/3RT, Vijayanagar Colony,
Hyderabad-500 057

## ఐడీహెచ్ కాలనీ నా గుండె లాంటిది..

● బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని


గజమాలతో మంత్రి తలసానికి ఘనస్వాగతం పలికన కాలనీవాసులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 22 : ఐడీహెచ్ కాలనీలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కాలనీ దేశానికే ఆదర్శంగా నిలిచాయని, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ కాలనీ తన గుండె లాంటిదని బీఆర్ఎస్ సనత్‌నగర్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం సాయంత్రం బన్సీలాల్‌పేట్ డివిజన్ ఐడీహెచ్ కాలనీ, జైనగర్ కాలనీ, కీస్ బ్లాక్స్, గండెమ్మ గుడి, జైప్రకాశ్ నగర్ బస్తీల్లో ఆయన ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి బస్తీలో మహిళలు మంగళహారతులు పట్టారు. ఐడీహెచ్ కాలనీలో భారీ గజమాలతో శీనన్నను సన్మానించి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణాలో తొలిసారిగా ఐడీహెచ్ కాలనీలో సకల సదుపాయాలతో 400 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. ఆనాటి గవర్నర్ నరసింహన్ కూడా ఇండ్లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారని గుర్తుచేశారు. బోయిగూడ బస్తీల రూపురేఖలు మారిపోయాయని, మరింత సేవ చేయడానికి ప్రతి ఒక్కరూ తనకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ తలసాని సాయికిరణ్ యాదవ్, బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే.హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి మహేశ్, బీఆర్ఎస్ డివిజన్ ఇన్‌చార్జి జీ.పవన్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేశన్ రాజు, కార్యదర్శి ఎం.మహేందర్, ఐడిహెచ్ కాలనీ అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు దక్షిణమూర్తి, నాయకులు ఏసూరి మహేశ్, మహాశక్తి ఫ్రెండ్స్ అసోసియేశన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీశక్తి కాలేజ్‌లో ఫ్రూట్ మిక్సింగ్ వేడుకలు


హోటల్ మనోహర్‌లో ఫ్రూట్ మిక్సంగ్‌లో పాల్గొన్న కళాశాల విద్యార్థులు, కళాశాల సిబ్బంది, యాజమాన్యం

బేగంపేట్ నవంబర్ 22: బేగంపేట్‌లోని శ్రీశక్తి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ లో బుధవారం క్రిస్మస్ ఫ్రూట్ మిక్సింగ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల ఎండు ఫలాలు, పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలు, మద్యంతో కలిపి కేక్ ఫ్రూట్ మిక్సింగ్ నిల్వాలను తయారు చేశారు. కళాశాల యాజమాన్యం, విద్యార్థులు, నగరంలోని ప్రముఖ హోటల్స్‌కు చెందిన మేనేజర్లు, రోటరీ క్లబ్ ప్రతినిధులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ సత్య పింజల, డైరక్టర్ యమునారంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ నరేంద్రకుమార్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేవీ ఉద్యోగుల రక్తదానం



రక్తదానం చేస్తున్న నేవీ ఉద్యోగులు

అమీర్‌పేట్, నవంబర్ 22 : రెడ్ క్రాస్ సొసైటీ సలహాదారు, ఎస్ఆర్‌నగర్ మ్యాగ్నిస్ డయాగ్నస్టిక్స్ ఎండీ సింగం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని నేవీ హెడ్‌క్వార్టర్స్‌లో ఉద్యోగులకు బుధవారం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం నేవీ ఉద్యోగులు రక్తదానం చేశారు. కార్యక్రమాలను యూనిట్ హెడ్ రియర్ అడ్మిరల్ రవి నేష్‌సేథ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. శిబిరంలో దాదాపు 150 మందికి నేవీ ఉద్యోగులు మధుమేహ చికిత్స చేయించుకున్నారు.